# ప్రచ్ఛన్నప్రసంగము

ఇది కూడా పొగడ్తయే. కాని ఈ పొగడ్త కొంచెము గుప్తంగా వుంటుంది. అచ్ఛన్నపద్ధతిలో వున్నంత స్పష్టంగా కనుపించదు. సాధారణంగా ఇది ధ్వనిగర్భితము. ప్రచ్ఛన్న ప్రసంగం చేయడానికి నేర్పు కావాలని వేరే చెప్పనక్కరలేదు.

దీనిని గుర్తించడము ఏమంత కష్టమైన పనికాదు. తామరాకుపై తళతళలాడుతున్నది మౌక్తికముకాదు. నీటి బిందువు అని గుర్తించడము ఎంత తేలికనో, ఇది ప్రసంగము మాత్రమేనని తెలుసుకొనడము కూడా అంత సులభము.

సులభమైనంతమాత్రాన దీని రచన అంత సుసాధ్యమూ కాదు. సాహిత్యోపాసనా వాసనచేత సహృదయ సాంగత్య ఫలితంగానో, ప్రతిభా వ్యుత్పత్తుల పరమ పరిపాకంగానో ఇట్టి అన్యాపదేశ వాక్కు లభిస్తుంది.

ఈ ప్రచ్ఛన్న ప్రసంగమువలన ఎదుటివారిని సంతోషపెట్టడమూ, కార్యసాధనము చేయడమూ సులభము.

ఒక తాలూకా గుమాస్తా కథ చెపుతాను. ఆయన పెద్ద గుమాస్తా. అధికారులను బుట్టలో వేసుకొనడములో అంతవాడు లేడని ప్రతీతి.

ఆయన ఒకసారి అధికారిదగ్గరకు వెళ్ళాడు. ఒక క్రొత్త గుమాస్తాకు, ఆయనకూ పడదు. ఆ క్రొత్త గుమాస్తాను ఎట్లాగయినా ఏడిపించాలని చూస్తున్నాడు.

ఆ అధికారి పెద్దగుమాస్తాతో మాట్లాడుతూ ప్రసంగవశాన "ఆ చిన్న గుమాస్తా వేళకు వస్తున్నట్లు లేదే" అన్నాడు.

పెద్దగుమాస్తా చేతిలోని కాగితాలు బల్లమీదికి జారవిడిచి నిశ్చబ్దుడై తెల్లబోయి గుడ్లు తేలేసి భయభ్రాంతుడైనట్లు నటిస్తూ "ఈ విషయము తమదాకా వచ్చిందా బాబూ?" అన్నాడు.

ఈ విషయము తమదాకా వచ్చిందా అన్న వాక్యంలో ఎంత అర్థం వుందో చూద్దాము.

"ఈ విషయము మీకు తెలిసిందీ! ఇక వాడిగతి ఏం కావాలి! అన్యాయంగా చచ్చాడు!" అని ఒక అర్థము. "మీరు అంటే మాకు చచ్చే భయము. క్రింది ఉద్యోగస్థులను అదుపు ఆజ్ఞలలో పెట్టి భయభక్తులతో ప్రవర్తించేలాగున చేయడములో మీ శక్తి అసామాన్యము. మేమంతా ఇల్లాగ భయపడి చస్తుంటే అతడు మీరంటే భయములేకుండా ఆలస్యంగా వచ్చి ప్రాణమ్మీదికి తెచ్చుకున్నాడే!" అని ఈవిధంగా ఆయన చూపులకు అర్థం చెప్పవచ్చు. "ఈ సంగతి మీదాకా వచ్చిందీ!" అనడములో ఆ క్రొత్త గుమాస్తా రోజూ ఆలస్యంగా వస్తున్నది నిజమేనని చెప్పినట్లూ అయింది.

అధికారిని పొగడటమూ, ఆ పొగడ్త స్పష్టంగా కనపడని పద్ధతిలో మామూలు మాటలలో మాటుపెట్టడమూ ఇందులో గుర్తించవలసిన విషయాలు.

ఇల్లాగ పొగడ్తను మామూలు మాటలలో మాటుపెట్టియిస్తే అవతలవాడు అంత సులభంగా గుర్తించలేడు. పొగడ్త అంటే అసహ్యించుకొనేవాడిని కూడా, ఇల్లాంటి స్తుతిగర్భితమైన వాక్యాలతో సుముఖుణ్ణిగా చేసుకోవచ్చును.

ఇంకోవిధంగా కూడా స్తుతిని మరుగుపరచవచ్చును. ఒకడు తనను గురించి తాను ఏమనుకొంటాడో, ఆ మాటే నీవు అంటే, గుర్తింపరాని పొగడ్త అవుతుంది.

నల్లనివాడే ఉన్నాడనుకొందాం. వాడు 'నేను నల్లగా వున్నాను. నా ముఖం తగలెయ్య ఎందుకు, ఈ వెధవ బ్రతుకు' అనుకోడు గదా!

నల్లగానే వున్నానుగాని, ఏమంత అసహ్యంగాలేను. ముక్కు వంకరా, మూతి వంకరా లేదుగా నాకు! అని సరిపెట్టుకొని నలుపుకు మెరుగు రావటానికి కాస్త పవ్డరు వేసి ముఖం రుద్దుకొంటాడు. ఈ రహస్యం తెలుసుకొన్న మా స్వామి ఒకసారి నాతో అన్నాడు.

"మీరు నల్లగా వుంటేనుటుకు ఏమండీ, మీ ముఖంలో కళ వుంది" అని. అల్లా అన్నప్పుడు అతడు వున్నమాటే అంటున్నాడు అనుకొన్నానుగాని పొగడుతున్నాడని నేను అనుకోలేదు. ఎవ్వరూ అనుకోరు.

ఒక ఉపాధ్యాయుడు వున్నాడు. అతడేమంత ప్రసిద్ధుడు కాదు, కాకపోయినా అతనికి ఏదో అభిప్రాయం వుంటుందికదా తనను గురించి! ఆ సంగతి ఊహించుకోవాలె మనము. ఊహించుకొని ఇల్లా అనవచ్చు–

"మీరు పాఠాలు చెప్పే పద్ధతి అదో రకం. పెద్ద దర్పము ఏమీ లేకుండా, చెప్పవలసింది ఏదో క్లుప్తంగా చెప్తారు. అదో విశిష్టమైన పద్ధతి" అని అంటే చాలు. అది గుప్తమైన పొగడ్తే అయింది.

ఇల్లాగే నటుడు తాను కొంతవరకు నటనావైదుష్యం కలవాడనని అనుకొంటాడు. అధికారి తాను క్రిందివాళ్ళను అదుపు ఆజ్ఞలలో పెట్టగల నేర్పరినని అనుకుంటాడు. ఆ సంగతే మనం అనాలె. అప్పుడు అది గుటుక్కున మ్రింగుడుపడుతుంది. అంతేకాని లేనిపోని అభూతకల్పనలు చేస్తే ఆ పొగడ్త

## మునిమాణిక్యం నరసింహారావు

మునిమాణిక్యం నరసింహారావు

"స్తుతి ఆత్మస్తుతి" నుంచి

92 పేజీలు, వెల: 25/-

ప్రతులకు: శ్రీ మానస పబ్లికేషన్స్, విజయవాడ–2

దెబ్బకు దెయ్యం జడిస్తే, పొగడ్తకు దేవతలూ దిగొస్తారు! పొగడ్తలు దాటలేని అగడ్తలు వుండవు. పొగిడే వారి తెలివితేటల్ని బట్టి పొగడ్తలు ఫలిస్తాయి.

పోతే, పొగడ్తలు చాలా రకాలనీ, అందులో ప్రచ్ఛన్న, అచ్ఛన్న పద్ధతులుంటాయనీ చెబుతున్నారు, హాస్య భాష్యకారుడు మునిమాణిక్యం.

ప్రింగుడుపడదు. పైగా వికారపెడుతుంది. ఇది అమోఘమైన సత్యము.

వేశ్య ఇంటికి వెడితే ఆమె ఏమంటుంది? 'ఏమండోయ్ ఏదో దారితప్పి వచ్చారే' అంటుంది.

ఈ వాక్యము ప్రచ్ఛన్నస్తుతికి మంచి ఉదాహరణ. మీరు గుణవంతులు, వేశ్య ఇంటికి దారి తెలిసినవారు కారు. ఏదో దారిదప్పి ఇల్లా వచ్చి వుంటారు అన్న అర్థము అందులో గర్భితమై యున్నదనీ, అది సున్నితమైన స్తుతి అని మనము గ్రహించగలము. లలితమైన స్తుతిమహత్తు అంతా ఆ వాక్యంలో ప్రచ్ఛన్నరూపంలో వున్నది.

ఆ వారముఖ్య ఇంకా సన్నిహితురాలు అయిన తరువాత ప్రాసంగికంగా అనే మాటలు ఏమిటా అంటే, "మీరు ఏదోలాగ అనుకొంటున్నట్లున్నారు. కావటానికి నేను వేశ్యనే! అయితే వేశ్యతనంలో కూడా ఉత్తమ మధ్యమాలున్నాయి. నేను అందరిలాంటిదానను కాను వెధవ డబ్బుకోసం దేవులాడటం అంటే అసహ్యం నాకు. అందరితోను మాట్లాడను. ఇక కాకపోతే మీబోటి పెద్ద మనుష్యులు వచ్చినపుడు మాత్రం వారిని సత్కరించడము తప్పదుకదా!"

ఆ వేశ్య మనలను పొగిడింది. తన్ను తాపొగుడుకొన్నది. కాని పైకి మాత్రం పరమసత్యమైన విషయాలు పలికినట్లుగా వున్నది. మనబోటి పెద్ద మనుష్యులను మాత్రమే గౌరవిస్తుందట! మనకు ఉప్పొంగి పోవటానికి ఆ మాట ఒక్కటే చాలు. మనము నిజంగా పెద్ద మనుష్యులముకాబట్టి లోపలికి ఆహ్వానించింది. ఇంకొకరిని అయితే బైట నుంచోబెట్టేది అని మనం అనుకొని సంతోషిస్తాము.

పొగడ్త అయినా అల్లాగ ప్రచ్ఛన్నంగా వుంటే అది రమ్యమైనది, రసవంతమైనది, ప్రతిభాభాసితమైనది అవుతుంది. ఈ ప్రచ్ఛన్న ప్రసంగంలోని మాధుర్యాన్ని ఎంత మెచ్చుకొన్నా తనివితీరదు. నిర్జీవము, నీరసము, నిష్ఠుర, కాఠిన్యగర్భితము అయిన వాక్యాలకంటే ఈ మధుర సృష్టి ఎంత కొనియాడ తగినది! ఉట్టిపడే జీవకళలో, రాణించే రమణీయకత, భాషించే ప్రసన్నతగల ఈ వాగ్వ్యాపారము ఒక శిల్పరచన అనడానికి ఏమీ సందేహం లేదు.

నా స్నేహితుడు శ్రీ రామమూర్తిగారు ఈ శిల్ప సృష్టిలో ఆరితేరినవాడు. హెడ్‌మాస్టరుతో మాట్లాడుతున్నాడు. ఈ కాలపు పిల్లలకు చదువులయందు శ్రద్ధ లేకపోవడమూ, గురువులయందు భక్తి లేకపోవడమూ ఎందుచేత అన్న విషయాన్ని గురించి హెడ్మాష్టరు ఏదో చెపుతున్నాడు. అందరూ వింటున్నారు. ఆయన అన్నదానికి కొందరు కాదంటున్నారు.

శ్రీరామమూర్తిగారు అంటాడూ – "మన హెడ్‌మాస్టరుగారు అన్నట్లు ఈ స్థితిలో వుంటే కుర్రవాళ్లు ఎందుకూ పనికిరాకుండా పోతారు!" ఇల్లా అని విచారంగా ముఖంపెట్టి అందరివంకా చూశాడు.

ఈ స్థితిలో వుంటే కుర్రవాళ్లు ఎందుకూపనికిరాకుండా పోతారన్నది సామాన్యమైన విషయము అందులో విచిత్రము ఏమీలేదు. అదేదో విచిత్ర సత్యగర్భితమైన ఒక వాక్యంలాగ, ఆ పరమ రహస్యాన్ని హెడ్‌మాష్టరుగారు గుర్తించినట్లు, ఆ గుర్తించడములో గల గొప్పతనాన్ని మనము చూడకపోవడము తప్పు అయినట్లూ శ్రీరామమూర్తిగారు "హెడ్‌మాష్టరుగారు అన్నట్లు" అని ప్రారంభించి, ఆ పేలవమైన ఆ వాక్యాన్ని మళ్ళీ అనడములో ఆయన పొగడడము గుప్తంగా వున్నది. అదే నేను గ్రహించమని కోరుతున్నాను.



## గాయని

* "మీరింత గొప్ప గాయని కావడానికి గల ఇన్స్పిరేషన్?" అడిగాడు విలేకరి.
"మా నాన్న! చిన్నప్పుడు నా ఏడుపు విని పెద్ద గాయని అవుతావని సంగీత కళాశాలలో చేర్పారు" చెప్పిందా గాయని.

: పి. సురేష్‌కుమార్

# మాటికి మారుపాళ్ళు

మాటికి మారుపాళ్ళు వాడిది మెజారిటీ పుటక
శంఖ చక్రాలు, పలుగు పారలై, వాడికై ముందుగానే
వెలిసాయంటే,
సూర్యచంద్రులు, పగలు రాత్రులు, వాడి వాకిట్లోనే
వెలిగారంటే
మరి వాడిది నిఖార్సయిన మెజారిటీ పుటకే!

గుప్పిట ఇముడాల్సిన బలపం
ఒడి చేరాల్సిన పలక
ఒడిలో నిగురించాల్సిన బాల్యం
చిరుగు బ్రతుకులోంచి జారి
పలుకరించకుండా పారిపోయాయంటే
వాడిది స్వచ్ఛమైన మెజారిటీ పుటకే మరి!

'అ' అంటే 'అయ్యగారు'
'ఆ' అంటే 'ఆకలి'
అని నమ్ముకున్న ఎదుగు బొదుగు లేని
గాముగ బతుకు కాలంతో ఎదిగిందంటే
వాడిది నిప్పు లాంటి మెజారిటీ పుటకే గదా మరి!

అక్షర దీక్షతో కాలి పేటలపై వాలేసిన ప్రభుత్వం
పలకా బలపాలు పంచేసి
యరలవశషసహలు దిద్దిస్తుంటే
"సరా!"
"లావా!"
"శ్రీ!"
"షా!"
"స్వాహా"
అంటూ నేను మేసే కంటి, చింత బరికతో గద్దిస్తుంటే
దమురులేని అక్షరజ్యోతి చటుక్కున చీకటితో
చేయి కలిపింది
'తప్పనాది కాదంటూ' తప్పుకుపోయి
ఉప్పు నీటితో నోరు ప్రక్షాళించుకుంది అక్షరగోదారి!
కాకుల లెఖ్ఖలు కాగితాలపై దర్జాగా మొలిచేసాయి
'మాటికి నూరుశాతం' రిపోర్టులై వేద భూమి నిండా నిర
బూసాయి
నశించిన అక్షరం మాత్రం ఎండిన తల్లి స్తన్యంలా
సిగ్గుతో మరోసారి తల వేళ్ళాడేసింది.
మరేం ఢోకా లేకుండా ముందుకు సాగేసింది మాటికి మారుపాళ్ళు
వాడి మెజారిటీ పుటక

— కె.వి.విజయబాబు